# వాగ్దానం

రచన:
కుమారి ఎ. వెంకటరత్నం

రైలు వేగంగా పరుగెడుతుంది థర్డుక్లాసు కంపార్టుమెంట్లో కిటికీదగ్గర కూర్చుంది నాగమణి. బయటకు చూస్తున్నది. బండి నడుస్తుంటే చెట్లు టెలిగ్రాఫ్ స్తంభాలు పోతున్నట్లుగా కనిపిస్తున్నాయి. అవి బండి వేగం కన్న వాటి వేగమే హెచ్చుగా వున్నట్లు కనిపిస్తుంది. కంటిలో నలకపడటంచేత దృష్టిని చేతిలోవున్న పుస్తకం వైపు త్రిప్పింది. చదవ బుద్ధికాలేదు. మనస్సు ఎందుకో తన చెప్పు చేతుల్లో ఉండలేదు. మళ్ళీ దృష్టిని బయటకు మరల్చింది. ఆవస్తున్న దృశ్యం చూడటానికి ఎంత అందంగావుంది. చిన్నకొలను, దానినిండా ఎఱ్ఱని తామర పువ్వులు, తామరాకులమీద నీటి బిందువులు ముత్యాల్లా ఆటూ ఇటూ నాట్యం చేస్తున్నాయి. దాని ముందర అప్పుడే పిండిపెట్టిన దవళవస్త్రాల్లా కొంగలు ఒంటికాలి మీద జపంచేస్తున్నాయి. దూరాన్న పచ్చటి చేలు. ఆచేలుమధ్య బాటసారుల రహదారి స్పష్టంగా గోచరిస్తున్నాయి. అలా ఎంతసేపు చూసినా తనివి తీరటం లేదు. కనురెప్ప మూసి విప్పేటంతలో, మరొకసారి చూడాలన్న, చూడటానికి అవకాశం లేకుండా దాటిపోయింది బండి.

తెలతెలవారుతున్నది. పడమటి చంద్రుడు తన పని ముగించి అస్తమించేడు. ఉదయభానుడు కొండల చాటు నుంచి పొంచి చూస్తున్నాడు. కొండలనడుమ సూర్యబింబం పండు ముత్తైదువ నిండు కుంకుమబొట్టు దిద్దుకున్నట్లు ఎఱ్ఱగా వుంది. టైము 7 గం॥ అయింది. చలికాలం అవటంచేత కిటికీ తలుపులు వేసివున్నాయి. అద్దాలమీద మంచు బిందువులు ముత్యాల్లా మెరుస్తున్నాయి. బాలభానుని లేత కిరణాలు వాలుగా కిటికీగుండా ప్రకరించి శరీరాన్ని తాకుతున్నాయి. వేడి ఎక్కువగా తగలటం లేదు. ఎంతో వెచ్చగా వుంది. తెల్లవారిందని తెలియటానికి పోర్టర్లు టీ అమ్ముకుంటూ ప్లాట్ ఫారమ్మీద తిరుగుతూ, పేసింజరులను మేలుకొలుపుతున్నారు.

తను చేరవలసిన గమ్యస్థానం ఇంకా మూడు గంటలే వుంది. మనస్సులో ఎందుకో ఎక్కువభాగం సంతోషంతో నిండిపోయింది. రాత్రి పడుకోడానికి చోటు లేక జాగరం చెయ్యవలసి వచ్చింది నాగమణికి. శరీరానికి వెచ్చగా ఎండ తగులుతున్నాయి. నెమ్మదిగా నడుం వాల్చింది. చిన్న మగతనిద్ర పట్టింది, ఇంతలో బండి ఒక్కసారి వెనక్కి, ముందికిగుద్ది బ్రేకు పడ్డట్టు సడన్ గా ఆగిపోయింది. ఆ కుదుపుతో నాగమణికి తెలివివచ్చింది. నిద్ర కళ్ళతో బోర్డు మీదవున్న అక్షరాలను చదివింది. అది వాళ్ళ వూరే అనుకుంది. గడియారం చూసుకుంది. ఇంకా చాల టైముందే అప్పుడే ఇంత తొందరగా వచ్చేసిందా! లేక గడియారం ఆగిపోయిందా అనుకొని. గడియారం చెవిదగ్గర పెట్టుకు చూసుకుంది. గుండె కొట్టుకున్నట్లు టిక్కు టిక్కుయంటూ కొట్టుకుంటున్నది. కళ్ళు నులుపుకొని మళ్ళీ బోర్డుపైన అక్షరాలు చదివింది. అప్పటికికాని తనవూరుకాదన్న సంగతి తెలియలేదు నాగమణికి. బండి ఆగి అరగంట అయింది. ఎక్కడా సిగ్నల్ ఇచ్చే సూచనలు అగుపించలేదు. నాగమణికి అనుమానం వచ్చింది. అప్పుడే ఇద్దరు ఆసాములు మాట్లాడుకుంటున్నారు, తూర్పుల బండి మూడు గంటలు లేటు అన్న మాటలు వినబడ్డాయి. అబ్బ మూడు గంటలు లేటే తను ఎంత ఆరాటపడుతుందో, అంత ఆలస్యంగా నడుస్తున్నది. కసితీరా ఒక్కసారి తిట్టుకుంది. అనుకున్న టైముకి ట్రైన్ ఎప్పుడూ సరిగ్గా వెళ్ళవు అని గొణుక్కుంది. పుస్తకం తీసింది చదవటానికి, చదవాలని అనిపించలేదు. శూన్యంలోకి చూస్తూ ఏది ఆలోచిస్తున్నది.

◆ ◆ ◆ ◆

నాగమణి ఆ వూళ్లోనే పుట్టింది. అక్కడ చదువు పూర్తి చేసింది: మరీ అంత పల్లెటూరు కాదు. అలాగని పెద్ద పట్నంకాదు. అయినా అన్ని విధాలా అందుబాటు లోవున్నాది. నాగమణి ఎస్.ఎస్.ఎల్.సి.వరకూ చదువుకుంది. చదువుకున్న రోజుల్లో రమతో ఎక్కువ స్నేహంగా వుండేది. రమ గొప్పింటి పిల్ల స్కూల్లో చదువుకున్నప్పుడు ఎక్కడకయినా వెళ్ళవలసివస్తే రమే తీసుకెళ్ళేది. తనూ, రమా ప్రతిఇంటూ వాళ్ళ తోటకువెళ్ళి అక్కడ మామిడిచెట్లక్రింద ఎంతసేపో కాలం గడిపేవారు. తరవాత నెమ్మదిగా గోపీతో పరిచయమయింది. అప్పటికి నాగమణికి 10 సం॥ సాయంత్రం పూట కొలను గట్టు దగ్గరకు వచ్చి ఎంతసేపో ఆడుకునేవారు నాగమణికి గోపీతో మాటాడమన్నా, ఆటలాడడమన్నా నిద్రాహారాలు

(తరువాయి 21వ పేజీలో)

---

శ్రమశిక్షణతో సంచరించాలి. మనదేశాన్ని, మన ప్రజలను ప్రేమించాలి. మన భారతమాతను హృదయపూర్వకంగా పూజించాలి. ప్రతివిద్యార్థి సన్మార్గగాములై మంచిపనులు చెయ్యాలి:

ఆనాడే దేశంలో శాంతి సుస్థిరం చెందుతుంది! భారతదేశం బాగుపడుతుంది!! భారతమాత ఆనందిస్తూ తన బిడ్డల భక్తితత్పరతకు మురిసి పోతుంది!!! మనం అభివృద్ధి లోనికి రాగలుగుతాం!

(10వ పేజీ తరువాయి)

కూడా మానేసేది. ఇద్దరూ కలసి చదువుకునే వాళ్లు.

నాగమణి తల్లి చిన్నతనంలోనే మరణించింది. తండ్రి తాగుడుకి అలవాటుపడి ఎవర్తినో ఉంచుకున్నాడు. తండ్రి సరిగ్గా చూసేవాడుకాదు. సవతితల్లికూడా తన్ను చూసేదికాదు అందుకే ఎక్కువ కాలం రమతో, గోపీతోను కలసి గడిపేది. ఆ సమయంలో తనకి ఏదీ జ్ఞాపకమొచ్చేదికాదు. ఇంటికి రావాలంటే భయం వేసేది. అది నరకంలా తోచేది. చిన్నగుడిసె దానిలో మిణుకుమిణుకుమంటూ లాంతరు వెలుగుతూంది ఒకనాడు ఆమె తండ్రి మత్తుగా త్రాగివచ్చేడు. తాగిన వాళ్ళంటే నాగమణికి చాల భయం తండ్రిని చూచి భయపడి మూల దాగుంది' ఒక్కనాడయినా తన్ని ప్రేమగా లాలించలేదు. అమ్మ పోయిన తరువాత ప్రేమంటే ఏమిటో తెలీకుండా పోయింది. ఇక సవతితల్లి బాధలు చెప్ప నక్కరలేదు. అందరూ నాగమణిని త్రాగుబోతువాడి కూతురని తన్ను ఎవరూ పెళ్ళి చేసుకోమని అనేవారు. అందుకే తనతో మాట్లాడటానికికూడా అందరూ అసహ్యించుకుంటూ దూరంగా వుండేవారు. పాపం రమకి, గోపీకి నాగమణి అంటె ఎంతో ప్రేమ.

ఆనాటినుండి ఆమెకు ఏదో వెలితి అనిపించింది. ఆ చిన్నారి హృదయంలో పెళ్ళి అంటె ఏమిటో తెలియక పోయినా తనని ఎవరూ చేసుకోరు అన్నదిగులు ప్రారంభమైంది.

ఒకరోజు గోపీతో ఇలా చెప్పింది. గోపీ! నన్ను ఎవరూ పెళ్ళిచేసుకోరుట అని కళ్ళంట నీళ్లుకార్చింది.

మణీ! మనం ఇద్దరంకలసి పెళ్లి చేసుకుందాం హాయిగా దండలు వేసుకుందా, తెలిసి తెలియని అజ్ఞానంతో అన్నాడు. పెళ్ళి అంటే దండలు వేసుకోడం అనుకున్నాడు. నిజానికి గోపీకికూడా పెళ్ళి అంటే ఏంతో తెలీదు సరదాగా చెప్పుకుపోయేడు అదేమాట నాగమణి లోనాటుకు పోయింది. ఆనాడు తన చేతులతో దేవుడి ప్రాంగణంలో చిన్న కాగితంమీద ఇదే నాగమణి అని ముత్యాల్లా రాసి ఇచ్చేడు.

కాలం ఎంతో తొందరగా గడిచిపోయింది. నాగమణి తండ్రి మరణించాడు. తనికి ఎవరూ దిక్కులేకుండా పోయారు. అప్పటికి తనకి 16 సం॥ నిండా యవ్వనం మనస్సుతోపాటు మనస్సు కూడా పెరిగింది. గౌన్లువేసుకున్నరోజుల్లో గోపితో ఎక్కువ చనువుగామాట్లాడేది. ఇప్పుడు పరికాలు, వోణీలు వెయ్యటంతో గోపితో మాట్లాడాలంటే ఎందుకో సిగ్గు.

నాగమణీ! నాగమణీ!...పరుగెత్తుకుంటూ వచ్చేడు గోపీ. స్తంభందగ్గర నించుని ఎటో చూస్తున్న మణిని చూసి కనురెప్ప వెయ్యడంకూడా మరచిపోయేడు. సోం ముఖం, చక్కటి మొనదేరిన నాశికం, కాటుక దిద్దిన కళ్ళు వంపులు తిరిగిన శరీరం చూడటానికి ఎంతో అందంగా కనిపించింది. గోపీ అలా తదేకంగా చూస్తున్నాడు.

గోపీ!...ఒక్క పిలుపుతో ఈ లోకంలోకి వచ్చేడు. మణీ! ఎంతలా మారిపోయేవు. మొన్నటివరకు కలిసి తిరిగేవాళ్లం ఎంత పెద్దదానివయేవు. మరి ఈ రోజునుంచి నాతో కలసి రావన్నమాట చిన్న పిల్లాడిలా అడిగేడు.

తనకు ఏం చెప్పాలో తోచక మునిపంటితో క్రింద పెదవిని నొక్కుతూ కళ్ళతోనే సంజ్ఞ చేసింది.

మణీ!... నేను కాలేజీలు చేరదామని అనుకుంటున్నాను. నాన్నగారు పైవూరికి పంపిస్తారుట నువ్వులేందే నేను చదవగలనా! అందుకే మనిద్దరం కలిసి పై వూరికి వెళ్ళి చదువుకుందాం రాకూడదు ఎగతాళిగా అన్నాడు.

గోపీ!......అని తల పైకెత్తింది. చక్కటి ఆ కళ్ళ నుండి నీటి బిందువులు చెక్కిళ్ళమీదుగా జారేయి.

మణీ! ఏడుస్తున్నావా! నిజంగా అనుకున్నావా! ఆమె ఏడుస్తుంటే చూడలేక పోయాడు తను నిజంగా వుద్యోగరీత్యా పై ఊరికి వెళ్ళటం ఖాయం. కాని మణి లేందే వూరు లేదు. ఆమె కంటినీళ్లు చూడగానే ఏదో చెప్పాలనుకున్నవాడు చెప్పలేకపోయాడు. ఓదారుస్తూ నవ్వేసేడు.

లేదు గోపీ! వయస్సుతోపాటు నన మనస్సుకూడా పెరిగేయి నాకీ లోకంలో నువ్వు తప్ప నాకు ఎవ్వరూ లేరు. మిగిలింది స్పష్టంగా చెప్పలేకపోయింది.

గోపీకి అర్ధమయింది. మణీ! తప్పకుండా నిన్ను పెళ్లి చేసుకుంటాను నేను ఉద్యోగం చేసి నిన్నె చేసుకుంటాను. అదే గుడిముందర వాగ్దానంచేసేడు. దేవుడి సమక్షంలో చేతిలో చెయ్యివేసి ఒట్టి అవి అన్నాడు.

ఆ మాటలు చెవుల్లో రింగుమంటూంటే శరీరం పులకరించింది. మళ్ళీ మనస్సు ఆలోచనలకి జారుకుంది.

ఆ రోజు గోపీ ఉద్యోగరీత్యా పైవూరికి వెళ్ళిపోయేడు. ఎంతకాలంవరకో నిరీక్షించింది. గోపీదగ్గరనుంచి వుత్తర ప్రత్యుత్తరాలు లేవు. కాలం గడపటం కష్టంగా వుండటంచేత తనుకూడా ఏదయినా వుద్యోగం చేయా అన్న సంకల్పంతో ఆ వూరినుంచి మకాం మర్చింది. అతి కష్టంమీద టీచరుగా పనిచేస్తున్నది. వేసవి సెలవులు ఇచ్చేరు. తను పుట్టిన వూరు చూడాలని తన వాళ్ళందరిని

చూడాలన్న ఉబలాటంచేత బయలుదేరింది. అప్పటికి ఎన్నాళ్ళనుంచో రమ రమ్మనమని వ్రాసింది. గోపీ అవూళ్ళోనే వున్నాడనిరాసింది. కనీసం తన పెళ్ళికయినా రమ్మనమని వ్రాసింది. ఎంతో గట్టి ప్రయత్నం చేసినా వెళ్ళలేక పోయింది. సెలవులు దొరక్కపోవటంచేత వెళ్ళలేదు. ఇన్నాళ్ళకి తనకు తీరిక దొరికినందుకు ఎంతో మురిసిపోయింది. గోపీని కలుసుకో వచ్చునని తనమనస్సు వేదించింది. తనుకన్న కలలు ఫలిస్తాయని ఆశతో నిండి పోయింది. ఇలా ఆలోచిస్తుండగా తను చేరవలసిన గమ్యస్థానం తన చూపుమేరలో కనిపించింది.

మొదట తనూ, రమా కలసి ఆడుకున్న మామిడిచెట్లు కనిపిస్తున్నాయి. అవెట్ల అప్పుడు వాళ్ళలాగే పొట్టిగా వుండాలి. అవి ఇప్పుడు ఎంత గుబురుగా ఎదిగిపోయాయి, చూడటానికి ఎంతో అందంగా వున్నాయి. ఆ ప్రక్కన పచ్చటిచేలు కనిపించేయి. ఇప్పుడు కోతల సమయంలాగున్నది. బాగాపండిపోయి సూర్యకిరణాలు పడి పచ్చటి మేలిమి బంగారు ఛాయలు మెరుస్తూ ఇక ఈభారాన్ని మోయలేము అంటూ తలలువాల్చేయి. వాటినడుమ కాపుకన్నెలు వంపులు తీర్చుకుంటూ ఎంతో హుషారుగా నడుస్తున్నారు. పొలాలగట్లమీంచి నడుస్తూ తనూ, రమాకలసి ఏవేవోవూహించుకొనేవారు. కొంచెం ముందరవస్తుంటే గోపీతో కలసి తిరిగిన కొలను కనిపించింది. ఆ నీడా ఎలావుందో ఇప్పటికి అలాగే వున్నది. తను చదువుకున్న స్కూల్ కనుచూపు ప్రాంతంలో కనిపిస్తున్నది. దూరంనుంచి చూస్తుంటే అప్పటికన్న ఇప్పుడు చాల బాగా కట్టేరు. అది దగ్గరకువస్తే చూడ్డానికి వీలవుతుంది. అనుకొంటూ వుండగానే కొలను దృశ్యం మాయమయి స్కూల్ దగ్గరకు వచ్చింది. అప్పుడు వట్టి బయలు జాగా వుండేది. ఇప్పుడు దానిచుట్టూ కాంపౌండు కట్టేరు. దానిలో రకరకాల ఎత్తుల్లో నిటారుగా గుబురుగా మొక్కలు కనిపిస్తున్నాయి. అదిగో ఆ కనిపిస్తున్న తనూ, రమా, గోపి కలసి చదువుకున్న క్లాస్‌రూమ్. పిల్లలు వున్నట్లు అలికిడిగా వుంది, దానికి కొంచెం దూరంలో చుట్టు ప్రక్కల ఎన్నిపాకలు వుండేవి. అవి ప్రస్తుతం పెంకుటిల్లులా తయారయేయి. వాటి మధ్య మిగిలింది ఈ పాక ఒక్కటే అదే తను ఉండేది. అందరూ పాకలను పెంకుటిల్లులులా మార్చుకున్నారు. కానీ దాన్ని మార్చేవారు ఎవరూ లేరు. ఒక్కసారి ఇల్లు గుర్తుకు రాగానే ముందురోజులు గుర్తుకు వచ్చేయి. ఇంకా ఇప్పటికి ఆ పాకను చూస్తుంటే ఆనాడు తండ్రి బాగా మత్తుగా త్రాగివచ్చి, తూలుతూ, చింత నిప్పులు కురిపిస్తూ ఎఱ్ఱటి కళ్ళతో తన వేపే చూస్తున్నట్లు, ఒక్కసారి ఆ రూపవి కళ్ళముందునుంచి కనిపించి మాయమయింది. అనుకోకుండా నాగమణి కళ్ళనుండి నీళ్ళారి చేయి కళ్ళ నీళ్ళు ఒత్తుకుని మళ్ళాచూసేసరికి ఆ ప్రదేశం దాటి పోయింది. అప్పుడప్పుడు తనూ గోపీ వచ్చి ఆడుకునే దేవాలయం వచ్చింది. ఆ దేవాలయంముందే తనకి వాగ్దానం చేసేడు. పుస్తకంలోని కాగితం తీసి చూసుకుంది. దేముడి సమక్షంలో గోపీ నాగమణి అని చెక్కినముత్యాలాంటి అక్షరాలను చూసుకుంది. ఒళ్లు పులకరించింది. తను కన్న కలలు ఫలిస్తాయని అనుకొంది, తనకోసం గోపి ఎదురుచూస్తుంటాడని అనుకుంది. గోపీ చెప్పిన మాటలే మళ్ళ చెవుల్లో ఇంకా గింగురు మంటున్నాయి. అలా ఒక్కొక్కటి కనిపించి మాయమవుతున్నాయి. సరగ్గా సరగ్గా రైలుప్లాట్‌ఫారంమీదకి వచ్చింది. కీచుమంటుశబ్దంచేసి బండిఆగింది. బండి ఆ స్టేషనులో ఎక్కువసేపు ఆగదు. అందుకే తొందరగా చేత్తోపెట్టి పట్టుకొని జనకముందులు చూడకుండా దిగింది దిగిన రెండు నిమషాలకేమ్ముళ్ళా కదిలిందిం బండి.

(సశేషం)

ముఖ చిత్రం:
చిత్రకళా ఫిలింసువారి ·
'కిలాడి బుల్లోడు' చిత్రంలో చంద్రకళ

